బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

కోర్టు డ్యూటీ అధికారుల సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు

కోర్టు డ్యూటీ అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం ప్రగతి మైదాన్, మార్చి 11: ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణ తప్పితే చర్యలు తీసుకుంటామని ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు అన్నారు. కొత్తగూడెంలోని తన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని కోర్టు డ్యూటీ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎప్పటికప్పుడు కేసుల పురోగతి వివరాలను ఉన్నతాధికారులకు తెలుపుతూ.. వాటిలోని ప్రతీ విషయాన్ని ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయాలన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్(ఎన్ బీబ్ల్యూ) జారీ విషయంలో కృషి చేసి కన్విక్షన్ రేటు పెంచాలన్నారు. ఏవైనా సందేహాలు ఉత్పన్నమైనప్పుడు వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సలహాలు, సూచనలతో కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

పేదల అనుకూల బడ్జెట్ ప్రవేశపెట్టాలి : ఎమ్మెల్యే

కొత్తగూడెం అర్బన్, మార్చి 11 : ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ సామాన్య, మధ్య తరగతి వర్గాలకు మేలు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉందని, నియోజకవర్గానికి కావాల్సిన కేటాయింపులపై ఇప్పటికే పలు మార్లు మంత్రులకు లేఖలు అందించామని తెలిపారు.

పలు పాఠశాలల తనిఖీ

కొత్తగూడెం గణేష్ టెంపుల్, మార్చి 11 : కొత్తగూడెం మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో ప్రభుదయాళ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హనుమాన్‌బస్తీ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించి పరిశుభ్రంగా వండుతూ తాజా, ఐఎస్ఐ మార్కు ఉన్న ఆహార పదార్థాలను వినియోగించాలని సూచించారు. బూడిదడ్డ, టూ ఇంక్లైన్ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉత్తమ ప్రతిభ చూపించే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామన్నారు.

కనీస మద్దతు ధర కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా

కొత్తగూడెం గణేష్ టెంపుల్, మార్చి 11 : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా పోరాటం కొనసాగిస్తున్నదని సంయుక్త కిసాన్ మోర్చా, అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ అన్నారు. జాతీయ కమిటీ పిలుపులో భాగంగా కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందించారు.

16న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

కొత్తగూడెం టౌన్, మార్చి 11 : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన ఆదివారం ఉదయం 8గంటలకు జిల్లాస్థాయి జావెలిన్, 100, 400 మీటర్ల పరుగుపందెం అంశాల్లో పోటీలు, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెంటల్ స్కూల్ గ్రౌండ్స్, దమ్మపేటలో నిర్వహిస్తారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహిధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు 14, 16, 18, 20 సంవత్సరాల లోపు బాలబాలికలు, స్త్రీ, పురుషులకు ఉంటాయని, ప్రతిభ చూపినవారిని ఈ నెల 23వ తేదీ హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర పోటీలకు పంపుతామని పేర్కొన్నారు. జిల్లాలోని అథ్లెట్లు ఈ నెల 16న ఆదివారం ఉదయం 8గంటలకు చేరుకోవాలని, కోచ్ జే.కృష్ణకు రిపోర్టు చేయాలని, మరింత వివరాలకు 7013552707 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

లక్ష్మీదేవిపల్లి, మార్చి 11 : మండలంలోని గట్టుమల్లలో తమ వ్యవసాయ భూముల్లో వేసిన బోరులో కొంతమంది వ్యక్తులు రాళ్లు వేసి తమపై దౌర్జన్యం చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని హరి, నరేష్ పోలీసు ఉన్నతాధికారులను కోరారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లిలో విలేకరులతో వారు మాట్లాడుతూ ఈ ఘటనపై గత నెలలో స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత

కరకగూడెం, మార్చి 11: 108 అంబులెన్స్‌లో ఈఎంటీగా విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతిచెందిన దోమల ప్రణయ్ కుటుంబానికి మంగళవారం గ్రీన్‌హెల్త్ సర్వీసెస్ సంస్థ నుంచి బాధిత కుటుంబానికి హైదరాబాద్ పట్టణంలో రాష్ట్ర 108 హెడ్ ఆపరేషన్స్ ఏంఏ ఖాలీద్, హెచ్ఆర్ హెడ్ కిరణ్ కిశోర్ చేతుల మీదుగా రూ.5లక్షల చెక్కు అందజేశారు.

రసవత్తరంగా వీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్

కరకగూడెం, మార్చి 11: మండలంలోని గొల్లగూడెం గ్రామ పరిధిలో ముసలమ్మ తల్లి జాతర సందర్భంగా నాలుగు రోజులుగా కొనసాగుతున్న వీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం రసవత్తరంగా కొనసాగింది. సూపర్ సిక్స్ టోర్నమెంట్ ఎవరు గెలుస్తారో అని పోటీలను తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నిండు జాతర రోజున సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయని నిర్వాహకులు గుడ్ల రంజిత్ కుమార్, గోపి, శివ, నరేష్, రాజేష్, రమేష్, మహేష్ తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే 'మెచ్చా'కు ఆహ్వానం

దమ్మపేట, మార్చి 11: మండలంలోని మొద్దులగూడెంలో ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఏకుల పోతమ్మ ఆలయ మహోత్సవానికి హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డా భాస్కర్‌రావు కోరారు. ఈ మేరకు మంగళవారం తాటిసుబ్బన్నగూడెంలోని మెచ్చా స్వగృహంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆయన వెంట కమిటీ బాధ్యులు చిన సత్యం, బాల రామారావు, శ్రీరాములు ఉన్నారు.

అభివృద్ధికే మొదటి ప్రాధాన్యం

దమ్మపేట, మార్చి 11: నియోజకవర్గ అభివృద్ధికే మొదటి ప్రాధాన్యమిస్తానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్పష్టం చేశారు. మండలంలోని జమేదార్ బంజర్, పార్కలగండి, బాలరాజుగూడెం, జగ్గారం, అంకంపాలెం, ఆర్లపెంట, పూసుకుంట గ్రామాల్లో మంగళవారం సీసీ రోడ్ల నిర్మాణాలకు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

40 నెలల్లో పవర్‌ప్లాంట్ పూర్తి చేయాలి

సింగరేణి సీఎండీ బలరాం



మాట్లాడుతున్న సీఎండీ బలరాం

కొత్తగూడెం సింగరేణి, మార్చి 11 : మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఉన్న 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని 40 నెలల్లోనే పూర్తి చేయాలని సింగరేణి సీఎండీ బలరాం అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్‌తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. సింగరేణి తరపున సీఎండీతోపాటు డైరెక్టర్ సత్యనారాయణరావు, డైరెక్టర్ ఎల్‌వీ సూర్యనారాయణ, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌డీఎం సుభాని, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బీహెచ్ఈఎల్ నుంచి జనరల్ మేనేజర్, హెడ్ పార్థసారథి దాస్, జీఎం జోగేష్ గులాటి ఇతర అధికారులు పాల్గొన్నారు. సీఎండీ మాట్లాడుతూ పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.

బొగ్గు, క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో పరస్పర సహకారం

బొగ్గు రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి దేశ అవసరాల దృష్ట్యా క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లోకి అడుగుపెట్టాలని కృత నిశ్చయంతో ఉందని, ఈ నేపథ్యంలో గత 60 ఏళ్లుగా ఖనిజాల ఉత్పత్తిలో అంతర్జాతీయ అనుభవం ఉన్న జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ(ఎన్ఎండీసీ)తో కలిసి నడిచేందుకు సంసిద్ధంగా ఉన్నామని సింగరేణి సీఎండీ బలరాం పేర్కొన్నారు. హైదరాబాద్‌లో సింగరేణి డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి ఎన్ఎండీసీ సీఎండీ అమితావ ముఖర్జీ, ఆ సంస్థ డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో మేథో విజ్ఞానాన్ని పంచుకునేందుకు ఐఐటీ హైదరాబాద్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. సమావేశంలో ఎన్ఎండీసీ డైరెక్టర్లు విశ్వనాథ సురేష్, వినయ్‌కుమార్, జయ్‌దీప్ దాస్‌గుప్తా, ప్రియదర్శిని గడ్డం, సింగరేణి డైరెక్టర్లు ఎల్‌వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఈడీ కోల్ మూమెంట్ ఎస్‌డీఎం సుభాని, జీఎం ఫైనాన్స్ సుబ్బారావు పాల్గొన్నారు.

'పైలెట్' పంచాయతీల్లో బీఆర్ఎస్ బృందం పర్యటన

గ్రామంలో సర్వే చేసి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

మణుగూరు టౌన్, మార్చి 11: మణుగూరు మండలం లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పైలెట్ ప్రాజెక్టు కింద లంకమల్లారం పంచాయతీని ఎంపిక చేశారు. బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పంచాయతీలో ఇంటింటి సర్వే నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని విమర్శించారు. లంకమల్లారం పంచాయతీలో కనీసం గృహ జ్యోతి, పెన్షన్, అర్హులైన వారికి వచ్చిన ఇందిరమ్మ ఇళ్లు క్యాన్సిల్ చేసి వారికి నచ్చిన వారికి మాత్రమే ఇస్తూ అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. కార్యక్రమంలో కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, యాదగిరి గౌడ్, ముదిగంటల కృష్ణ, ఆవుల నరసింహారావు, ఎడ్ల శ్రీనివాస్, అక్కి నరసింహారావు, దర్శనాల శ్రీనివాస్, కాటబోయిన సుజాత, ఏనిక ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా రహదారి

ప్రమాదభరితంగా గట్టుమల్ల-మైలారం రోడ్డు

లక్ష్మీదేవిపల్లి, మార్చి 11 : మండలంలోని గట్టుమల్ల – మైలారం ప్రధాన రహదారి ప్రమాదభరితంగా మారింది. గట్టుమల్ల ఫారెస్టు నర్సరీ దాటిన తర్వాత ఓ కల్వర్టు రహదారి కోతకు గురికావడంతో అధికారులు అక్కడ కల్వర్టు నిర్మించారు. కల్వర్టు నిర్మించి అలాగే వదిలేసి అక్కడ ఉన్న గుంటను పూడ్చడం మర్చారు. అది కాస్త రోడ్డుకు పక్కనే ఉండటంతో రాత్రివేళ్లో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

మహ్మద్ ముజాహిద్‌కు కలెక్టర్ అభినందన

తన ఆటోతో మహ్మద్ ముజాహిద్

ఇల్లెందు, మార్చి 11: ఇల్లెందు పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ ముజాహిద్ సామాజిక సేవా దృక్పథంతో తన ఆటోలో వికలాంగులు, గర్భిణులకు కొన్ని సంవత్సరాలుగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాడు. విషయం తెలుసుకున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఆటో డ్రైవర్ మహ్మద్ ముజాహిద్‌ను కలెక్టర్ కార్యాలయానికి పిలిపించి అభినందించారు. వికలాంగులకు ఇచ్చే వీల్ చైర్ ఇచ్చి ఆటోలో ఎక్కే వికలాంగులు, గర్భిణులకు సౌకర్యంగా ఉంటుందని వీల్ చైర్ అందజేశారు. ఈ సందర్భంగా మహ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ.. కలెక్టర్ అభినందించడం చాలా సంతోషంగా ఉందని, నా సేవలు ఇంకా కొనసాగిస్తానని పేర్కొన్నాడు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

మణుగూరు టౌన్, మార్చి 11: రాష్ట్ర గ్రంథాలయ సమితి నుంచి మణుగూరు పబ్లిక్ లైబ్రరీకి పుస్తకాలు వచ్చినట్లు తహసీల్దార్ రాఘవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 97 స్టడీ చైర్స్, 400 పుస్తకాలు, 13 స్టడీ టేబుల్స్ వచ్చాయని, తాజాగా విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో అభ్యర్థి 424 మంచి మార్కులు సాధించాడని పేర్కొన్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి

దమ్మపేట, మార్చి 11: ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ప్రముఖ న్యాయవాదులు గొంది మురళీ, సంధ్యారాణి అన్నారు. మండలంలోని మండలపల్లి, ముష్టిబండి పాఠశాలల పది విద్యార్థులకు మంగళవారం వారు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.

పరీక్ష సామగ్రి అందజేత

కరకగూడెం, మార్చి 11: మండలంలోని కరకగూడెం, అనంతారం, భట్టుపల్లి జడ్పీ పాఠశాల, కస్తూర్బా బాలికల విద్యాలయం, ఆశ్రమ పాఠశాల పది విద్యార్థులకు మొత్తం 129 మందికి మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి ఛటర్జీ పరీక్ష సామగ్రిని ఎంఈవో మంజూల చేతుల మీదుగా అందజేశారు.

సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యేలు పాయం, తెల్లం

బూర్గంపాడు, మార్చి 11: ఐటీసీ సంస్థ అందించే సీఎస్ఆర్ నిధులతో పినపాక, భద్రాచలం నియోజకవర్గంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పినపాక, భద్రాచలం ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. మంగళవారం బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ కళాభారతిలో నిర్వహించిన ఐటీసీ బంగారు భవిష్యత్ నిరుపేద సహాయ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నిరుపేద మహిళలకు మెళకువలను గుర్తించి వారికి అనేక రంగాల్లో శిక్షణ ఇప్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి పలు రకాల కార్యక్రమాలు నిర్వహించి ఆర్థికంగా మెరుగు పరిచేందుకు తోడ్పడుతున్న ఐటీసీ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీసీ హెచ్ఆర్ జీఎం శ్యామ్‌కిరణ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

అశ్వాపురం, మార్చి 11: అశ్వాపురం మండలంలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన తుమ్మల చెరువు పంచాయతీలో మంగళవారం సోందె సావిత్రికి మంజూరైన ఇందిరమ్మ ఇంటికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. ఓరుగంటి భిక్షమయ్య, ఆవుల రవి, బేతం రామకృష్ణ, తూము పెదరాఘవులు, తుక్కాని మధుసూదన్‌రెడ్డి, కమటం నరేష్, రాగం మల్లయ్య, శ్యామకూరి వెంకన్న, బచ్చు వెంకటరమణ, వంకా సత్యనారాయణ పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత

చర్ల, మార్చి 11: మండలంలోని 24 మంది లబ్ధిదారులకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మంగళవారం కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మొగిలి శ్రీనివాసరావు, ఎంపీడీవో ఈదయ్య, చర్ల సొసైటీ అధ్యక్షుడు పరుచూరి రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.

డైలీవేజ్ వర్కర్ల జీతాలు తగ్గించొద్దు

భద్రాచలం, మార్చి 11: హాస్టల్ డైలీవేజ్ వర్కర్ల జీతాలు తగ్గించకుండా ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవాలని కోరుతూ సీఐటీయు జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జీవో నెం.64 రద్దు చేయాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, మార్చి 11: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న కిన్నెరసాని(బాలురు), కుచనపల్లి (బాలికలు), వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి, హైదరాబాద్‌లోని క్రీడా పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీవో బి.రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశాల ఎంపిక కోసం ఈ నెల 16 నుంచి 25 వరకు డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో 26 మార్చి నుంచి 28 మార్చి వరకు ఉంటాయని పేర్కొన్నారు.

గాంధీ విగ్రహాన్ని పునఃప్రతిష్ట చేయాలి

అశ్వాపురం, మార్చి 11: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గతంలో ఉన్న మహాత్మగాంధీ విగ్రహాన్ని తిరిగి పునఃప్రతిష్ట చేయాలని అఖిలపక్ష నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు. ఇటీవల నూతనంగా నిర్మించిన రామాలయం పక్కన ఉన్న గాంధీ విగ్రహాన్ని తొలగించి పక్కన పెట్టడం సరికాదని, ఎవరైతే గాంధీ విగ్రహాన్ని తొలగించారో వారే తిరిగి ఆ విగ్రహాన్ని పునఃప్రతిష్ట చేయాలని కోరారు.

నాటుసారా పట్టివేత

టేకులపల్లి, మార్చి 11: మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ టీం ఎస్సై గౌతమ్ ఆధ్వర్యంలో నాటుసారా స్థావరాలపై దాడి చేసి నాలుగు లీటర్ల నాటుసారాను పట్టుకున్నారు. జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ టీం ఎస్సై గౌతమ్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం మండలంలో బొమ్మనపల్లి, కొత్తతండా, మంగ్యతండా, శంబూనిగూడెం, చంద్రుతండా, రాజుతండా, సూర్యతండా గ్రామాల్లో నాటుసారా స్థావరాలపై దాడి చేశారు. ఈ దాడిలో నాలుగు లీటర్ల సారా పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గౌతమ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

అశ్వాపురం, మార్చి 11: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని పోలవరం నియోజవర్గానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై అశ్వారావుపేట వస్తుండగా స్థానిక పెట్రోల్ బంక్ వద్ద లారీ ఢీకొట్టడంతో 25 ఏళ్ళ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎస్సై యయాతి రాజు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను సేకరించారు. యువకుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం అశ్వారావుపేట మార్చురీకి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

టేకులపల్లి, మార్చి 11: మండలంలోని బేతంపూడి గ్రామానికి చెందిన చేతుల రాములు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడి కుటుంబానికి టేకులపల్లి బైతల్లా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం బేతంపూడిలోని రాములు ఇంటికి వెళ్ళిన మసీద్ కమిటీ పెద్దలు మృతుడి తల్లికి నగదు అందజేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ములకలపల్లి, మార్చి 11: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని సీతారాంపురం శివారు మొర్రేడు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు మంగళవారం ఎస్సై రాజశేఖర్ తనికీ చేశారు. ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జిల్లాకు అన్యాయం చేస్తే ఊరుకోం..

భద్రాచలం, మార్చి 11: సీతారామ ప్రాజెక్టు నీళ్లను జిల్లాలోని అన్ని చెరువులు నింపిన తర్వాతే ఖమ్మం జిల్లాకు తీసుకెళ్లాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకు అన్యాయం చేసి ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకెళ్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. జిల్లాలో ఉన్న నీటి వనరులను సరిగా సద్వినియోగం చేయక పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు.

కారుణ్య నియామక ఇంటర్వ్యూ

ఇల్లెందు రూరల్, మార్చి 11: ఉద్యోగి వారసురాలికి కారుణ్య నియామక ఇంటర్వ్యూ నిర్వహించినట్లు సింగరేణి ఇల్లెందు ఏరియా ఇంజినీర్ ఆర్.నర్సింహారాజు తెలిపారు. మంగళవారం జీఎం కార్యాలయంలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసురాలికి కుటుంబసభ్యుల సమక్షంలో ముఖాముఖీ ఇంటర్వ్యూలు నిర్వహించారు.

పొగాకు ఉత్పత్తులు పట్టివేత

ఇల్లెందు, మార్చి 11: పొగాకు ఉత్పత్తులను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఘటన ఇల్లెందులో చోటు చేసుకుంది. ఇల్లెందు ఎస్సై సూర్య తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లెందు పట్టణం ఆంబజార్‌కు చెందిన శంకర్ సాహు తన గూడ్స్ వ్యాన్‌లో నిషేధిత గుట్కాలను ఖమ్మం నుంచి ఇల్లెందుకు తరలిస్తుండగా లలితాపురం చెక్‌పోస్ట్ వద్ద పట్టుకుని డ్రైవర్ రాకేష్ పాసి, ఓనర్ శంకర్ సాహులపై కేసు నమోదు చేశాం. పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ.53వేలు ఉంటుందని ఎస్సై సూర్య తెలిపారు.

విద్యార్థిని మృతిపై విచారణ జరిపించాలి

ఇల్లెందు, మార్చి 11: ఆదిలాబాద్ జిల్లాలో ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలిక అనుమానాస్పద మృతిపై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమాన్యు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు చనిపోతున్నా.. ప్రభుత్వం నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించాలి

టేకులపల్లి, మార్చి 11: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు అన్నారు. మంగళవారం టేకులపల్లి ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

అశ్వారావుపేట, మార్చి 11: ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆఫ్ టైప్ పామాయిల్ మొక్కలు నాటి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పాం గ్రోవర్స్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య డివిజనల్ ఆఫీసర్ రాధాకృష్ణను కోరారు. మండలంలోని నారంవారిగూడెం ఆయిల్‌ఫెడ్ కార్యాలయంలో మంగళవారం వారు బాధిత రైతులతో డివిజనల్ ఆఫీసర్‌ను కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏళ్ళ తరబడి నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత సంస్థపై ఉందని గుర్తు చేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని డివిజనల్ ఆఫీసర్ హామీ ఇచ్చారు.

వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

అన్నపురెడ్డిపల్లి, మార్చి 11: ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారి ప్రియాంకను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్య ఉప కేంద్రాల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

చండ్రుగొండ, మార్చి 11: విధుల్లో అల